తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
03 జనవరి 2025
పేజీలు : 08

# అవినీతిరహిత స్వచ్ఛమైన పాలన దిశగా ప్రభుత్వం కృషి

- ప్రజా ప్రతినిధులు, అధికారులు టీమ్‌గా పని చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరవచ్చు
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మిగతా 10లో..

# సాగునీరు అందిస్తాం

- జూరాల కాలువ ను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**చిన్నంబావి, జనవరి 2, (జనంసాక్షి):** చిన్నంబావి మండలం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందక, చిన్నమారు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందక పంట పొలాలు ఎండి పోతున్నాయని స్థానిక రైతులు మంత్రి జూపల్లి కృష్ణారావు దగ్గరికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి మంగళవారం మండలంలోని జూరాల కాలువలను పరిశీలించారు. మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ ప్రాజెక్టులో నీరు తక్కువ వుండటం వల్ల పంట పొలాలకు నీరు అందటం లేదని వారానికి రెండు సార్లు నీటిని వదలాలని అధికారులకు ఆదేశించారు. రోజుకు 1000 క్యూసెక్ నీటిని ఐదు రోజులపాటు వదలాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని ఇది మరోసారి రుజువు అయిందన్నారు. అనంతరం వెల్టూరు క్రాస్ రోడ్ దగ్గర కాలువలను పరిశీలించారు కాలువలను బాగు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీను, పరుషరాముడు, కిరణ్ కుమార్ గౌడ్, మందడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వెంటనే పూర్తి చేయాలి

- చారకొండ ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ, జనవరి 2, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులు వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను హౌసింగ్ డిఇ హరికృష్ణ ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ తో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ద్వారా నిర్వహించే సర్వేను వారం రోజులుగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలిసిన మెదక్ బిఆర్ఎస్ నాయకులు

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 2 (జనంసాక్షి):** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును కోకాపేట్‌లో, భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కను జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ను కోకపేట్‌లోని వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క గారిని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఒక మొక్కను బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెళ్ళ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, సెక్రటరీ జనరల్ గడ్డమిది కిష్టగౌడ్, కౌన్సిల్ సభ్యులు బిమరి కిషోర్,వంజారి జయరాజ్ సులోచన, ప్రబురెడ్డి, ఆర్కె శ్రీనివాస్, కాసాపురం మదు, యువ నాయకులు ఎంబీపూర్ మహేష్ యాదవ్, కసాపురం కిరణ్, రంజిత్ నాయక్, చెదల అరుణ్, తరుణ్ లడ్డూ తదితరులు పాల్గొన్నారు.



# అయిజ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సస్పెండ్



**అయిజ, డిసెంబర్ 2, (జనంసాక్షి):** అయిజ మండల పరిధిలో గురువారం మాస్టర్ షేక్షావలి ఆచారి ఆర్థికపరమైన వ్యవహారాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న అన్నారు. గత కొన్ని రోజులుగా అయిజలో సంతరించుకున్న ఆర్థిక లావాదేవీల విషయంలో మాస్టర్ షేక్షావలి ఆచారి వ్యవహార తీరు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. గజేంద్రగౌడ్, మాస్టర్ షేక్షావలి ఆచారి మధ్య జరుగుతున్న ఆర్థికపరమైన సమస్య ఆయన వ్యక్తిగత విషయమే తప్ప ఇది కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. ఈ విషయంపై హైదరాబాద్‌లో పార్టీ పెద్దలతో చర్చించి సస్పెండ్ చేయమని కోరారు. పార్టీ పెద్దలు ఈ విషయంపై తదుపరి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. అనంతరం షేక్షావలి ఆచారి వ్యవహార తీరు కాంగ్రెస్ పార్టీకి మచ్చ తెచ్చే విధంగా ఉంది. కనుక కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఎలాంటి మద్దతు ఇవ్వబోదని స్పష్టం చేస్తున్నామన్నారు. ఈ నిర్ణయానికి మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు సమావేశానంతరం నిర్ణయం తీసుకున్నామన్నారు.

# జిల్లా గ్రంథాలయానికి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలి

- వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్ష కార్యదర్శిలు ముచ్చర్ల దినకర్, కందికొండ మోహన్
- మంత్రి కృష్ణారావుకు వినతిపత్రం



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 2, (జనం సాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ భవనానికి ప్రముఖ కవి శతాధిక గ్రంథకర్త కీ.శే. కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలని ఎక్సైజ్ సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుకు కవులు వినతిపత్రం సమర్పించారు. వెన్నెల సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని మంత్రి చాంబర్‌లో వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ముచ్చర్ల దినకర్ కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ కందికొండ మోహన్ సామాజిక కవి ఎదిరెపల్లి కాశన్న, లింగమూర్తి మనుమడు కపిలవాయి ఆనంద వర్దన్, బండి బంగారయ్యలు కలిసి మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. నూతనంగా నాగర్ జిల్లా కేంద్రంలో నిర్మించిన భవనానికి కపిలవాయి పేరు పెట్టాలని ఈ సందర్భంగా మ్రంతికి వివరించారు. మంత్రి స్పందిస్తూ రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్‌కు సంబంధిత శాఖా అధికారులకు పంపిస్తామని తెలిపారు. గ్రంథాలయానికి కపిలవాయి పేరు పెట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఆటో యూనియన్ గ్యార్వీ దావత్‌లో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి, జనవరి 02 (జనంసాక్షి):** భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం కొత్త బస్ స్టాండ్ ఆటో యూనియన్ అధ్వర్యంలో గురువారం కొత్తకోట సమీపంలోని గుంపు గట్టు దర్గా వద్ద నిర్వహించిన గ్యార్వీ (కందూరీ) దావత్‌లో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసి వారితో పాటు కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో యజమానులు సంఘటితంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నియంత పాలన నడుస్తున్నదని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఫ్రీ బస్సు ప్రయాణం వల్ల ఉపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులను ఆదుకోవడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలం అయిందని అన్నారు. ఆటోలను నడుపుకుంటున్న వారికి నెల నెలా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తాత రాములు, జంగిడీ వెంకటేష్, మాజీ అధ్యక్షులు యాదయ్య, రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పలుస రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్ తిరుమల్ నాయకులు గంధం పరంజ్యోతి, చిట్యాల రాము, వంశీ, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ విడుదల

- జనవరి 15 నుండి 22 వరకు జరిగే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట, జనవరి 2, (జనంసాక్షి):** మండల పరిధిలోని శ్రీ ఉమామహే శ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 15 నుండి 22 వరకు జరిగే బ్రహ్మోత్సవాల వాల్ పోస్టులను విడుదల చేశారు. శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించిన అనంతరం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఏర్పాట్లు, పాలకమండలి చైర్మన్ సభ్యులు సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈఓ శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు, అర్చకులు, పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

- పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటాము ఎమ్మెల్యే. సునీత లక్ష్మారెడ్డి

**చిలప్ చేడ్, జనవరి 2, (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ బాదితులకు ఎప్పుడు అండగా ఉంటుందని మన ప్రియతమ నాయకురాలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. అలాగే ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డి సూచనల మేరకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు చిలప్ చేడ్ మండలంలోని అజ్జమర్రి గ్రామానికి సంబందించిన సిఎంఆర్ ఎఫ్ చెక్కులు గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ. 94,0000=00 వేల రూపాయల చెక్కులను అందజేశారు.దబ్బేడ మనోజ్ తండ్రి రమేష్, ఆర్ ప్రవీణ్ కుమార్, మల్కనీ వీనిలా తండ్రి మల్లేశం, మల్కనీ మల్లేశం, కూని శేఖమ్మలకు సీఎం సహాయ నిది ద్వారా మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షులు కే.విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ పోచ్చయ్య, మాజీ ఎంపిటిసి మల్లయ్య, ఎం. వీరాస్వామి, గాదె యాదయ్య, ఆర్. రాములు, బాల్ రాజ్, సత్యం, శ్రీశైలం, క్రిష్ణ, రాజు, క్రిష్ణ, శంకరయ్య, నాగయ్య, పాల్గొన్నారు.



# పీఎం కిసాన్ నిధి పెంపుపై అన్నదాతల హర్షం

- ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఉర్కొండ, జనవరి 2, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి కిసాన్ మోర్చా నాయకులు, రైతులు పాలాభిషేకం చేయడం జరిగింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు సంవత్సరానికి 6,000 రూపాయలు ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు మూడు విడతలుగా 2000 చొప్పున ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం 10,000కు పెంచడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞతగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మండల సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల నైపుణ్య ప్రదర్శనలు



**కృష్ణ, జనవరి 02, (జనంసాక్షి):** కృష్ణ మండలం ముడుమాల్ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్య ప్రదర్శ విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్( ప్రాజెక్ట్ వర్క్)లో నైపుణ్యాలు పెంపొందించే విధానంలో ఇంటి పనిని సద్వినియోగంలో 3, 4, 5వ తరగతి విద్యార్థులు వారి ఇంట్లో ఉన్న పాత పెళ్ళి పత్రికలను ఉపయోగించి చేసిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను గురువారం పాఠశాల ఆవరణలో తరగతి వారిగా ప్రదర్శన చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులను, క్లాస్ టీచర్లను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, వాలంటీర్ శ్రావణి, సర్వీస్ పర్సన్స్ సోఫీ పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ప్రధాని నరేంద్రమోడీ



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** రైతు జీవితాలను పండుగ చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ రైతు పక్షపాతిగా నిలిచారని బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య అన్నారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేబినెట్ సమావేశం రైతుకు అండగా తీసుకున్న నిర్ణయాలు హర్షించదగ్గవని అన్నారు. అన్నదాతకు అండగా డిఎపి సబ్సిడీని పొడిగిస్తూ 50కిలోల డిఎపి బస్తా 1350కే ఇవ్వడం రైతులకు శుభవార్త అన్నారు. రెండు పంటలకు భీమా పథకం పొడిగింపు, రైతు సంక్షేమం కోసం 3 వేల 850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి కేంద్ర మంత్రి వర్గం ఆమోదించడం హర్షణీయం అన్నారు. పసల్ భీమా యోజనతో పాటు వాతావరణ ఆధారిత పంటల భీమా ప్రకటించిందని అన్నారు. 824.77 కోట్ల కార్పస్ ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం ప్రధాని నరేంద్రమోడీకి కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనం అన్నారు. కానీ కొందరు రైతుల పేరున కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లెందుకి కృత్రిమ ఉద్యమం చేపట్టడం విడ్డూరమని విమర్శించారు. రైతులకు గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నదని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ రమేష్, జిల్లా నాయకుడు పాండు తదితరులు పాల్గొన్నారు

## కొత్త బావిపై అక్రమ కట్టడాలను ఆపాలి

- ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



**గద్వాల నడిగడ్డ, జనవరి 2, (జనంసాక్షి):** సంస్థానాదీసుల కాలం నాటి కొత్త బావిపై అక్రమ కట్టడాలను ఆపి వారిపై తగు చర్య తీసుకోవాలని గురువారము స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు క్రీడా, ప్రజా సంఘాల, సీనియర్ సిటిజన్ ఫోరం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల ముందర ఉన్న కొత్త బావినీ కూల్చి అక్రమంగా షాపులను నిర్మిస్తున్నారని, అది రాజుల కాలం నాటి బావి అని దానిని కాపాడవలసిన బాధ్యత మనపై ఎంతైనా ఉందని, కానీ భావి ప్రాంగణంలో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి షెటర్స్‌ను రోడ్డుకు పెట్టారని, పక్కననే అనంత కన్వెన్షన్ హాల్ యొక్క ఎక్సీస్ట్ ఫ్యాన్లను క్రీడా మైదానం వైపు పెట్టారని దానివలన వాకర్స్, క్రీడాకారులు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందనీ, క్రీడా ప్రాంగణంను కూడా ఆక్రమించుకున్నట్లు తెలుస్తుందని ఆక్రమణకు గురి అయిన ప్రాంగణమును పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కరపత్రంలను ముద్రించి, ప్రజలకు అవగాహన కల్పించి తమ కార్యాచరణను మొదలు పెడుతున్నట్లు వారు తెలిపారు. క్రీడా సంఘాల నాయకులు, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు కె .మోహన్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

## క్రీడలు జీవితంలో భాగం కావాలి

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ




**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** క్రీడలు మానసిక శారీరక దారుఢ్యం పెంచే క్రీడలు జీవితంలో భాగం కావాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన పాల్గొని తను ప్రకటించిన 12,222 రూపాయల నగదు బహుమతిని విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శరీర దృఢత్వానికి ఉపయోగపడే ఆటలను యువకులు విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. అంతేకాకుండా క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు అభిస్తాయని అన్నారు. అందుకు గాను చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంపినీ కలిసిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని గురువారం పాలమూరులోని ఎంపి.డికె.అరుణను కలిసి బిజెపి నాయకులు విన్నవించారు. ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు సాయిబన్న, మాజీ సర్పంచ్ రామకృష్ణ కలిసి ఎంపి డి కే.అరుణను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండలంలో రోడ్లు, డ్రైనేజీలు శేర్న పల్లిలో బిసి భవనం నిర్మించాలని ఎంపీకి విన్నవించారు. అందుకు ఎంపి అరునమ్మ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# గుజరాత్ ఐఐటీ కార్యశాలలో హాజరైన రవివర్మకు అభినందనలు తెలిపిన ఎంఈఓ పద్మయ్య



**కోహెడ, జనవరి 02, (జనంసాక్షి):** గుజరాత్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ఐఐటీ గాంధీనగర్ నందు జరిగే సీసీఎల్ సృజనాత్మక బోధన ప్రయోగ కార్యశాలకు కోహెడ మండలంలోని వింజపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రవివర్మ 5 రోజుల శిక్షణలో పాల్గొన్నారు. ప్రయోగ పూర్వక అభ్యసనం, ఆట వస్తువుల ద్వారా, పరిసరాలలో నిరుపయోగ వస్తువుల ద్వారా సైన్స్ అలాగే గణిత అంశాలను తయారు చేయడంలో మెళకువలు తెలుసుకోవడం, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యా వేత్తలతో సమష్టిగా పాల్గొని అభ్యసన సామగ్రి తయారీలో శిక్షణ తీసుకోవడం జరుగుతుందని ఎంఈఓ పద్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా వృతంతర శిక్షణ అనేది వృత్తి నైపుణ్యాలను పెంపొందిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని రవివర్మ తెలిపారన్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీసేలా ఉండి, ప్రతి వస్తువుతో ఒక శాస్త్రీయ ఆలోచన కలుగుతుంది అని తెలిపారు. విద్యార్థులకు వివిధ రకాల ఫజిల్స్ ఆడించడం, గాలి పీడనం, నీటి పీడనం, యాంత్రిక వస్తువులను తగిన సూచనలు ద్వారా పరికరాల తయారీలో అవగాహన పొందడం పట్ల ఆ విజ్ఞానం అందరి పాఠశాలల్లో అన్వయించే విధముగా ఉంటుంది అని ఎంఈఓ పద్మయ్య రవి వర్మను అభినందించారు. రవి వర్మ సదరు కార్యక్రమంలో పాల్గొనడం పట్ల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, వింజపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## హైదరాబాదులో జరిగే బీసీ కులాల సభను విజయవంతం చేయాలి

- బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది
- టిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షుడు అప్పల శేఖర్ యాదవ్




**నంగునూరు, జనవరి 2, (జనంసాక్షి):** కాంగ్రెసు పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచింది. అప్పల శేఖర్ యాదవ్ నంగునూరు మండల ఉపాధ్యక్షులు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3 శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద జరిగే బీసీల భారీ సభకు బీసీ కులాలు, కుల సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ సందర్భంగా అప్పల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ఆరు గ్యారంటీల లాగానే మళ్లీ తెలంగాణ బీసీలను కూడా మోసం చేయకుండా అందరం అప్రమత్తంగా ఉండాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సిద్దరామయ్య సాక్షిగా కాంగ్రెసు నాయకులు ప్రకటించిండ్రు. అధికారం వచ్చిన ఆరు నెలల లోపే బీసీ కుల గణన అని చెప్పి కేవలం అసెంబ్లీ తీర్మానంతోనే సరిపెట్టిండ్రు. బీసీ కమీషన్ ఇప్పటి వరకు ఈ విషయంలో ఏం చేసిందో ఎవరికీ తెలవదు. బీసీ సబ్ ప్లాన్ జాడ లేదు.స్థానిక సంస్థలకు 42% రిజర్వేషన్ ఇవ్వడానికి చట్టపరమైన అడ్డంకులు పెద్దగా ఏమీలేవని నా భావన. ఇప్పటికే సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణలో బీసీల శాతం 54% శాతం అని తేలింది. దాని ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను 42% పెంచుతూ ఒక ఆర్డినెన్సు ముందు జారీ చేయండి. చట్టం తరువాత తీసుకొద్దురు గాని. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలకు నిర్వహించడంపై ఆలోచన చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## పేటలో సమగ్ర శిక్ష ఉద్యోగుల శాంతియుత నిరసన ర్యాలీ




**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె గురువారం నాటికి 22వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఉద్యోగులు నారాయణపేట జిల్లా కేంద్రంలో శాంతియుత నిరసన మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర ఉద్యోగ సంఘం జాక్ అధ్యక్షులు ఎల్లాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత ర్యాలీలు చేపట్టారని ప్రభుత్వం ఇప్పటికైనా మా బాధలను గుర్తించి మమ్మల్ని విద్యాశాఖలో విలీనం చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించి, మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సిఐటియూ జిల్లా అధ్యక్షులు బలరాం, టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శివరాములు, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామిలు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణకు ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్

**వనపర్తి క్రైమ్, జనవరి 02, (జనంసాక్షి):** హైదరాబాద్‌లో జరిగే ఆంగ్ల భాష-నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గిరిజన విద్యార్థులు ఎంపిక అయ్యారని వనపర్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనపర్తికు చెందిన ఇద్దరు విద్యార్థులు దేవసాత్ వీరన్న నాయక్ (బిఏ) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్), మూడవత్ ధాని (బీకాం) (ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల), హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ యందు గల ఆంగ్లభాష బోధన సెంటర్-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కమీషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించే ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి మా కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 3 న ప్రారంభించబడి ఫిబ్రవరి 2 వరకు నెల రోజులపాటు ఉచిత వసతి కల్పిస్తూ ఆంగ్లభాష మెలకువలను విద్యార్థులకు నేర్పిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే గిరిజన విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించడం గొప్ప వరమన్నారు. ఆంగ్ల విభాగాధిపతి దాంసింగ్ మాట్లాడుతూ



ప్రస్తుతరణంలో ఏ చిన్నపాటి ఉద్యోగం చేయాలన్న ఆంగ్ల భాష యొక్క ప్రాధాన్యత ఎక్కువ ఉంటుందని, ఇది ఒక ఎంప్లాయిమెంట్ లాంగ్వేజ్ అని కొనియాడారు. తదనంతరం విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ ఆంగ్ల విభాగాధిపతి దాంసింగ్ ఇతర టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# బిజెపి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



వనపర్తి టౌన్, జనవరి 02, (జనంసాక్షి): వాజ్పేయి శత జయంతి ఉత్సవాలసందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వనపర్తి పట్టణం రాజనగరం ప్రాథమికత పాఠశాల వద్దే గేరిలో ఓబిసి మోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజ నగరం రవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్య గారు ప్రభాకర్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వాజ్పేయి చేసిన ప్రధాని అయిన తర్వాత ప్రజలకు విద్యార్థులకు స్కూళ్లకు వాజ్పేయి ఎన్నో కార్యక్రమాలు దేశంలో చేపట్టడం జరిగింది దని, వారి ఆశయాలను అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. నేటి భారత విద్యార్థులు రేపటి పౌరులు అని చెప్పి వారు ఉత్తమ విద్యార్థులను తీర్చి దిద్దాల్సిందిగా ఉపాధ్యాయులను కోరారు. ఊరు బాగుంటే దేశం బాగుంటది అని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినులకు చక్కటి బోధన, చదువు ఆటలు వారికి చక్కటి భోజనం అందించాలని సూచించారు. మాజీ సర్పంచ్ నారా యణ కౌన్సిలర్ గోపాల్ సింగిల్ విండో వైస్ చైర్మన్ బాల చంద్రయ్య బిజెపి రవి రాఘవేందర్ రాజు నక్క శీను సంజీవరెడ్డి మల్లేష్ శివ వంశీ పాల్గొన్నారు.

## బాధితులకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి

• ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నిజాంపేట్, జనవరి 2, (జనంసాక్షి): వివిధ కారణాలవల్ల అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ మండలంలోని పలు గ్రామాలలోని 20 మందికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని తెలిపారు. బాచేపల్లి గ్రామానికి చెందిన సాలె సాయిలు, సుశీల, చిలుముల లక్ష్మణ్, రవి గౌడ్, మాణిక్ నాయక్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ విజయ దుర్గా రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, బాబ్యా నాయక్, కృష్ణ ,శ్రీను పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

• ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య



ఉర్కొండ, డిసెంబర్ 2, (జనంసాక్షి): మండలంలోని గుడిగానిపల్లి, మాదారం, రాచాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను ఎంపిడివో కృష్ణయ్య పరిశీలించారు. నర్స రీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ చేసి విత్తనాలు నాటక పోవడంతో పంచాయతీ కార్యద ర్శులపై చర్యలు తప్పవని ఎంపిడివో కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసికూడా విత్తనాలు నాటలే దంటే పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని, డిసెంబర్ నాటికే విత్తనాలు నాటవలసివున్నా, ఇంకా ఎప్పటికి పూర్తి చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రెండు మూడు రోజుల్లో మండల పరిధిలోని అన్ని నర్సరీలలో సీడ్స్ నాటడం పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# సామరస్యంగా.."హిందూ స్మశాన వాటిక స్థలం పరిష్కారం"

• మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన.."రేజింతల్ గ్రామస్తులు"..!



న్యాల్ కల్, జనవరి 02, (జనంసాక్షి): శతాబ్దాల కాలంనాటి హిందూ స్మశాన వాటిక కూల్చివేత ఘటనతో ఐదు రోజులుగా తీవ్ర ఉద్రిక్తత, అత్యంత వివాదాస్పద, జఠలమైన సమస్యను సామరస్యంగా, శాంతి యుతంగా సమస్యను పరిష్కరించుకొని మతసామరస్యానికి ప్రతికగా నిలిచారు సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామానికి చెందిన యువకులు, రైతులు, నాయకులు. రేజింతల్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కుతుభోద్దీన్, మరో వ్యక్తి డిసెంబర్ 29న గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1/1ఆలో గల 2.32 ఎకరాల వ్యవసాయ భూమి వంశపార పర్యంగా వచ్చిందంటూ.. సర్వే నెంబర్ 1/1ఆ లోని హిందూ స్మశాన వాటికలో వందల సంఖ్యలో ఉన్న సమాధులను జేసీబీతో నేల మట్టం చేశారు. సమాధుల కూల్చివేత ఘటనను తెలుసుకున్న గ్రామస్తులు స్మశాన వాటిక స్థలం వద్దకు గ్రామ స్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లడంతో తీవ్ర ఉద్రి క్తత పరిస్థితి నెలకొంది. ఇరువురి వద్ద వాగ్వాదం నెలకొంది. గ్రామానికి చెందిన హిందూ సంఘాలు, యువకులు, అధికార, విపక్ష పార్టీకి చెందిన శ్రేణులు, రైతులు సంఘటన జరిగిన రోజే స్థానిక తహసిల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యా దును స్వీకరించిన అధికారులు వివాదాస్పద స్మశా న వాటిక స్థలం పై సర్వే చేసేందుకు చర్యలు చేప ట్టారు. ఈ మేరకు గురువారం తహసిల్దార్ భూపా ల్, ఎస్సై చెల్లా రాజశేఖర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, సర్వేయర్ లాల్ సింగ్, పోలీస్ ల సమక్షంలో సర్వే చేపట్టారు. సర్వే నెంబర్ 1/1ఆలో పట్టా దారుకు 2.32 ఎకరాలు రికార్డులో ఉండగా సర్వే చేపట్టిన అనంతరం పట్టాదారుకు ఉన్న వ్యవసాయ భూమి కంటే అదనంగా మరో 17/18 గుంటలు తేలినట్లు సర్వేర్ లాల్ సింగ్ రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎట్టకేలకు పట్టాదారు, ఫిర్యాదు చేసిన గ్రామస్తులు కలిసి సామరస్యంగా వివాదాస్పద స్మశాన వాటిక స్థలం పరిష్కారం అవడంతో సమస్య కొలిక్కి వచ్చిం ది. రెవెన్యూ అధికారులు 2.32 ఎకరాల మేర వ్యవ సాయ భూమిని కొలతలు చేపట్టి పట్టాదారుకు అవ సరమైన భూమిని చూపించి సమస్యను పరిష్కరిం చారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు, రైతులు, యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సర్వే చేపట్టిన వివరాలను రెవెన్యూ, పోలీస్ అధికా రులకు అందజేశారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని తహసీల్దార్‌కు సీపీఐ వినతి

• తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి



చేర్యాల, జనవరి 02, (జనంసాక్షి): కందుల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్య దర్శి కత్తుల భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం చేర్యాల తహసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కందుల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించినట్లయితే దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉంటారని వెంటనే కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి దళారుల చేతిలో మోసపోకుండా రైతులను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మల్లి మల్లన్న దేవాలయాభివృద్ధికి భక్తుడి విరాళం



న్యాల్ కల్, జనవరి 02, (జనంసాక్షి): మండలంలోని మల్లి శ్రీ మల్లన్న స్వామి దేవాలయాభివృద్ధికి భక్తుడు కూలర్ నరసింహారెడ్డి చేయూతను అందించారు. గురువారం దాదాపు రూ:40 వేలతో భక్తులకు నీటి ఎద్ద డిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో బోరు బావిని తవ్వించారు. దాదాపు రెండు ఇంచులకు పైగా బోరు బావిలో నుంచి నీరు రావడం తో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. మల్లన్న స్వామి ఆలయాభివృద్ధికి భక్తుడు కోలన్ కృషిపట్ల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు జగ్గొండ మారుతి, తాజా మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, మాజీ సర్పంచ్ భూమా రెడ్డి, భక్తులు రాజు, సిద్దారెడ్డి, విఠల్, వైద్యనాథ్, ప్రతాపరెడ్డి, మాణిక్, నాగేష్, రాకేష్, తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఈ నెల 4న అండర్ 14, 17 సైక్లింగ్ పోటీలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): నారాయణపేట జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14,17 బాలబాలికలకు ఈనెల 4న మక్త ల్‌లో సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జిఎఫ్ కార్యదర్శి గొడుగు నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల బాలబాలికలు ఆరోజు ఉదయం సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలం సెల్ నెంబర్ 7702713139, పిడి 9676270299కు సంప్రదించి సొంత సైకిల్, ధృవ పత్రాలతో నమోదు చేసుకోవాలని సూచించారు.

## నేడు పేటలో అయ్యప్ప స్వామి మహాపూజ

నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): నారాయణపేట జిల్లా కేం ద్రంలోని సరాఫ్ బజార్ శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఈ నెల 3న శుక్రవారం మధ్యాహ్నం 12గంటల నుండి శరణ ఘోషలతో భజన సంకీర్తనలతో అయ్యప్ప స్వామివారి 33వ మహాపూజ వైభ వంగా నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు తెలిపారు. ఈసందర్భ ఉద యం 8గంటలకు భారం బావి శివాలయం నుండి కళశం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలని కోరారు.

## బిజెపి సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ రాక

• జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు



**వనపర్తి క్రైమ్, జనవరి 02, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించే జిల్లా కార్యవర్గ సమావేశానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు తెలియజేశారు. బిజెపి సంస్థాగత పర్వంలో భాగంగా గత రెండు మాసాలుగా నిర్వహిస్తున్న ప్రాథమిక సభ్యత్వ నమోదు క్రియా శీల సభ్యత్వ నమోదు బూత్ కమిటీలను పూర్తి చేసుకున్నామని ప్రతి మండలంలో పోలింగ్ బూత్ కమిటీలలో 75% కమిటీలను పూర్తిచేసు కుని అర్హత సాధించిన మండల కమిటీ ఎన్నికలపై ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ మార్గ నిర్దేశం చేయనున్నారని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర జిల్లా మండల నాయకులు పాల్గొననున్నారని తెలియజేశారు.

## మెడిసిన్ విద్యార్థి కృతికకు ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్, జనవరి 02, (జనంసాక్షి):** నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకుని యంబిబియస్‌లో సీటు సాధించి ఈ విద్యా సంవత్సరం మెడిసిన్ చదువుతున్న వనపర్తికి చెందిన కృతిక కు స్థానిక హరిజనవాడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర చంద్ర శేఖర్ ఆర్థిక సాయం అందజేశారు. కృతిక తండ్రి ఆంజనేయులు ఆటో డ్రైవర్. కూతురు బాగా చదువుకోవాలని ప్రోత్సహించాడు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలలో, ఇంటర్మీడియట్ ఒక ప్రైవేట్ కళాశాలలో చదివిన కృతిక స్వశక్తితో కష్టపడి చదివి కరీంనగర్ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. ఈ విషయాన్ని వాట్సాప్ గ్రూప్‌లలో తన మిత్రులకు తెలియజేసిన సూర చంద్ర శేఖర్ నార్వే దేశంలో ఉంటున్న ఆయన మిత్రుడు బాల వర్ధన్ రెడ్డి స్పందించి 20వేల రూపాయలు ఆ అమ్మాయికి అందజేయమని పంపాడు. ఈ మధ్య సెలవులపై ఇంటికి వచ్చిన కృతికకు గురువారం తమ పాఠశాల విద్యార్థుల మధ్య ఆ డబ్బును అందజేశాడు. కృతిక పట్టుదల,కృషిని కార్యక్రమానికి హాజరైన పెద్దలు అభినందించారు. ఈనాటి కార్యక్రమంలో ఎంఈఓలు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు గణేష్ కుమార్, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, కవి జనజ్వాల, గంధం నాగరాజు, బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు రవి కుమార్, చిన్నయ్య, అరవింద్, విజయ భాస్కర్, రుక్మొద్దీన్, వరలక్ష్మి, రంగ నాయకమ్మ పాల్గొని అభినందించారు.

## బీఆర్ఎస్ జిల్లా నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**వనపర్తి, జనవరి 02, (జనంసాక్షి):** మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో గురువారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ జన్మదిన వేడుకలు జరిపారు. బర్త్ డే కేక్ కట్ చేసి వాకిటి శ్రీధర్‌కు మాజీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు పర్యాయాలుగా మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలను తీరుస్తున్న శ్రీధర్ అభినందనీయుడని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్ తిరుమల్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, ముద్దసర్, వడ్డేమాన్ రవి, రాజేందర్,చిట్యాల రాము, తోటశ్రీను పాల్గొన్నారు.

# విద్యాదానం భవిష్యత్తును నిర్దేశిస్తుంది

• విద్యార్థులకు బ్యాగులు, మైక్ సిస్టం అందజేసిన కొండ లక్ష్మణ్ రెడ్డి



**పెబ్బేరు, జనవరి 2, (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకారం అందిసామని కొండ లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు మైక్ సిస్టమ్ యాంప్లి ఫైర్, స్పీకర్ బాక్స్, మౌత్ పీస్‌లను కంచుపాటి లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ, పాఠశాలలోని 95 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం అలాగే పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ నిజంగా అభినందించాల్సిన విషయం అన్నారు. స్వచ్ఛందంగా ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న సందర్భాలను చూస్తున్నామని కొనియాడారు. రెగ్యులర్‌గా హాజరై చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని కాంక్షించారు.

**సహకరించడం గొప్ప సాధనం**

పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. చెన్నకేశవులు మాట్లాడుతూ, సహాయం చేయడం నిజంగా గొప్ప కార్యం అన్నారు. చైర్ పర్సన్ బాలీశ్వరమ్మ, సామాజిక కార్యకర్త ఎద్దుల గోవర్ధన్ రెడ్డి గ్రామ పెద్దలు శ్రీ కృష్ణారెడ్డి గారు, నేష రాములు, టైలర్ వెంకటేష్, రిటర్డ్ కానిస్టేబుల్ సుదర్శన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరసింహ ఉపాధ్యాయులు రవికుమార్ సార్, నాగిరెడ్డి, రజిత టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

• బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ




**వనపర్తి బ్యూరో, జనవరి 02, (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి బిజెపి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన నూతన మండల అధ్యక్ష ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి రూరల్ మండలం బిజెపి సభ్యత్వ నమోదు ,క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని బూత్ కమిటీలు మండల జిల్లా రాష్ట్ర నాయకుల సమన్వయంతో ముందుకు వెళ్లారని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామాలలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్ సింగిల్ విండో ఎన్నికలలో అధికార పార్టీకి దిమ్మ తిరిగేలా బిజెపి జెండా ఎగురవేయాలని గత పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలిచిన 63 వేల మంది ఓటర్లను మరొక్క మారు స్థానిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్నాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. పురు షోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు వనపర్తి మండల పరిశీలకులు జిల్లా కార్యదర్శి బోయెల్ల రాము జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు మండల అధ్య క్షులు ఎస్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు సుదర్శన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ కుమార్ అంజి వెంకటేష్ నాయక్ చిన్నయ్య యాదవ్ సత్యనారాయణ రావు బూత్ కమిటీ అధ్యక్షులు సోమన్న అంజి తిరుమలేష్ నాగరాజు రామకృష్ణ కరుణాకర్ కుమార్ లక్ష్మారెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలను సాధించాలి : సిపిఐ



**వనపర్తి టౌన్, జనవరి 02, (జనంసాక్షి):** ప్రజల కోసం పోరాడిన అమరుల ఆశయాలను సాధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు, నేతలు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వర్ధన్, వనపర్తి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి డి.చంద్రయ్య వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, రమేష్, శ్రీరామ్, గోపాల కృష్ణ, శ్రీహరి, రవీందర్, పృథ్వీనాదం మాట్లాడారు. దేశంలో బిజెపి మత రాజకీయాలు ముమ్మరమైన దశలో బర్ధన్ సిపిఐపార్టీ పగ్గాలు చేపట్టి సమర్థ నాయకత్వం పార్టీని పటిష్టం చేసిందన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో కార్మిక పోరాటా లకు నాయకత్వం వహించారన్నారు. ఫలితంగా కార్మికులకు అనుకూలంగా పలు చట్టాలు వచ్చాయన్నారు. 1957లో మహారాష్ట్ర నాగపూర్ నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారన్నారు. పేద ప్రజల్లో ఆయనకున్న పట్టుకు ఆ గెలుపు నిదర్శనం అన్నారు. ప్రజా పోరాటాల్లో 20 సార్లు అరెస్ట్ అయ్యారని, 4 ఏళ్లు జైలు జీవితం గడిపారన్నారు. చనిపోయిన రోజు ఆయన ఐదు జతల దుస్తులు, బూట్లు, కొన్ని పుస్తకాలు మాత్రమే ఆస్తిగా లభించాయని, నిరాడంబరతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. జనవరి1, 2016న ఆయన మరణించారన్నారు. జీవిత చరమాంకం వరకు ఎర్రజెండా పట్టి ప్రజల కోసం పని చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగించాలన్నారు. డి చంద్రయ్య వనపర్తి డివిజన్ కార్యదర్శిగా, సిపిఐ వనపర్తి జిల్లా తొలి కార్యదర్శిగా పనిచేశారన్నారు. తాపీ మేస్త్రి గా జీవితాన్ని ప్రారంభించి జిల్లా కార్యదర్శిగా ఎదిగారన్నారు. వనపర్తి లో ప్రజా పోరాటాలకు కేరాఫ్ అడ్రస్ గా చంద్రయ్య నిలిచారన్నారు. పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు భూములు కోసం పోరాడారన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం నిర్మాణం ఆయన కృషివల్లే జరిగిందన్నారు. జిల్లా పార్టీ ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పని చేయటమే మనం అర్పించే నిజమైన నివాళి కాగలదన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె. చంద్రయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉపాధ్యక్షుడు శ్రీరామ్, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఏఐవైఎఫ్ నేత లక్ష్మీనారాయణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, సిపిఐ సీనియర్ నాయకులు చిన్న కురుమన్న, పృథ్వి నాదం పాల్గొన్నారు.

# ప్రభుత్వం భవన నిర్మాణ రంగ కార్మికులను పూర్తిగా విస్మరించింది

- బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం



**సిద్దిపేట బ్యూరో, జనవరి 2, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం కానీ ఈ ప్రభుత్వం కానీ భవన నిర్మాణ రంగ కార్మికులను పూర్తిగా విస్మరించిందని బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం లోని సుతారి పెద్ద సంఘం కార్యాలయంలో 14 రంగాల భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని అన్ని సుతారి సంఘాల తోపాటు చుట్టుపక్కల గ్రామాల సుతారి సంఘాల నాయకులు, 14 రంగాల కార్మిక నాయకులు పాల్గొని పలు సమస్యలపై చర్చించారు. అనంతరం పట్టణ సుతారి సంఘం అధ్యక్షుడు తోట్ల నరసింహులు తో కలిసి ధరిపల్లి చంద్రం, శ్రీశైలం మీడియాతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ లేబర్ కారు ్డలు లేవన్నారు. ఈ మధ్యకాలంలో ఇంటి యజమానులు ఇంటి నిర్మాణంలో సమస్యలు వస్తే పోలీస్ స్టేషన్లకు సైతం వెళ్తున్నారని, ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నడూ జరగలేదని గుర్తు చేశారు. ఇంటి యజమానులు ఇంటి నిర్మాణానికి మేస్త్రిని మాట్లాడుకునే ముందే అన్ని విషయాలు చర్చించుకుని స్థానికునికి పని ఇస్తే బాగుంటుందన్నారు. అలా కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి పనులు ఇచ్చి పోలీస్ స్టేషన్‌ల వరకు వెళ్లడం సరికాదన్నారు. ఇక ముందు నుండైనా సిద్దిపేటలో భవన నిర్మాణదారులు స్థానిక సుతారీ కార్మికులకు నిర్మాణ పనులను ఇవ్వాలని కోరారు. అలాగే ప్రభుత్వం కూడా భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు సత్తయ్య, కనకయ్య, లక్ష్మీనారాయణ, ఎల్లం యాదవ్, పరశురాములు పలువురు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయిస్తే విజయం మనదే



**మహమ్మదాబాద్, జనవరి 2, (జనంసాక్షి):** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు, హార్టఫుల్నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో( హెల్ప్ ) రెండవ దశ కార్యక్రమంను మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిదులు మాట్లాడుతూ ధ్యానం కేవలం ఏకాంత సాధన కాదు ఇది విద్యార్థుల సామాజిక పరస్పర చర్యలను కూడా మెరుగుపరుస్తుందనీ, మైండ్‌ఫుల్‌నెస్ అభ్యాసాలు సానుభూతి, కరుణను ప్రోత్సహిస్తాయి, ఇవి బలమైన, సానుకూల సంబంధాలను నిర్మించడానికి అవసరమని, క్రమం తప్పకుండా ధ్యానం చేసే విద్యార్థులు తమ తోటివారితో దయ, అవగాహన మరియు సహనాన్ని ప్రదర్శించే అవకాశం ఉంది. ఈ మెరుగైన సామాజిక చైతన్యం మరింత సహాయక, సహకార అభ్యాస వాతావరణానికి దారి తీస్తుందని తెలిపారు. దీనితోపాటు విద్యార్థులు మానసిక ఒత్తిడి తగ్గించుకొనే నైపుణ్యాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. యోగ, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత పొందడంతో పాటు సంతోషకర జీవితానికి బాటలు వేసుకోవచ్చు అని వక్తలు వివరించారు. "మనసును శుభ్రపరుచుకోవడం" అనే నైపుణ్యాన్ని విద్యార్థులు అభ్యసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టఫుల్నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రతినిధులు రాఘవేందర్, సురేష్ కుమార్‌తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. రవీందర్, అధ్యాపకులు బాబు రావు, ఖాజా నిజాముద్దీన్‌లు పాల్గొన్నారు.

# పాలమూరు విసి ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లను కలిసిన పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం



**బిజినపల్లి, జనవరి 2, (జనంసాక్షి):** మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు అధ్యాపక బృందంతో కలిసి గురువారం పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి చెన్నప్పలను వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా విసి, రిజిస్ట్రార్‌లకు పూల మొక్కను ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు కళాశాలకు ఈ విద్యా సంవత్సరం అటానమస్ హోదా లభించిందని, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం పూర్తి చేయించడం జరిగిందని త్వరలోనే పరీక్షా ఫలితాలను విడుదల చేయాల్సి ఉందని వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపక బృందం డాక్టర్.నాగరాజు, డాక్టర్. సుప్య, శివ, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- పిఆర్‌టియు కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, జనవరి 02, (జనంసాక్షి):** పిఆర్‌టియు 2025 సంవత్సరం కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం గురువారం మక్తల్ నియోజక వర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరణ చేశారు. శాసనసభ్యులు మాట్లాడు తూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలలో సర్వతో ముఖాభివృద్ధికి ఉపా ధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై జనార్దన్ రెడ్డి, పల్లె వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతిలతో పాటు మక్తల్, మాగనూర్, కృష్ణ, ఉట్కూర్, నర్వ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు మండల కార్యవర్గ సభ్యులు మహిళా సంఘ బాధ్యులు, సీని యర్ సంఘ బాధ్యులు, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు డ్రైవర్లకు అవగాహన



**పెబ్బేరు, జనవరి 2, (జనంసాక్షి):** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎంవిఐ కార్యాలయంలో ఎంవిఐ వాసుదేవరావు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. వినియోగదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ రోడ్డు ప్రమాదాలు నివారణపై సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. సైన్స్ ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శన చేసి వాటిని ఆంగ్లంలో క్షుణ్ణంగా వివరించారు. వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాల సిబ్బంది. వెంకటేష్ నరేష్ ఉమారాణి మోడల్ స్కూల్ పిడి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన



**పెబ్బేరు, జనవరి 2, (జనంసాక్షి):** పెబ్బేరు సుభాష్ కూడలి నుండి వనపర్తి రోడ్డు విస్తరణ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి. శుక్రవారం రోజున ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు తెలిపారు. ఇంకా తొలగించని నిర్మాణాలను వాటి యజమానులు వెంటనే తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, మున్సిపల్ ఏఈ చంద్రశేఖర్ నాయకులు ఎద్దుల సాయినాథ్ కే దయాకర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా, మోడీ ప్రభుత్వం

- కృష్ణ మండలం బిజెపి నాయకులు



**కృష్ణ, జనవరి 02, (జనంసాక్షి):** రైతుల అభివృద్ధి సంక్షేమం అన్నదాతకు అండగా నిలిచాడు ప్రధాన మోడీ కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని కృష్ణ మండలం బిజెపి నాయకులు అన్నారు. రైతుకు పెట్టుబడి సాయం పీఎం కిసాన్ కింద ఇస్తున్న రూపాయలు 6000ను రూపాయలు 10000కు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం నాయకులు మాట్లాడుతూ వ్యవసాయం లో రైతులు అప్పుల పాలు కాకుండా పెట్టుబడి సహాయం అందించేందుకు ప్రధాని మోడీ పీఎం కిసాన్ స్కీమ్ అమల్లోకి తెచ్చి రైతులకు ఏడాదికి రూపాయలు 6000 ఇస్తున్నారని దీంతో దేశంలో కోట్ల మంది రైతులకు ఆరేండ్లుగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులకు మరింతగా చేయూత ఇవ్వాలన్నా సంకల్పంతో ప్రధాని మోడీ పెట్టుబడే సహాయాన్ని రూపాయలు పదివేలకు పెంచారు అని రైతుల అభివృద్ధి కోసం ఎంత చేసినా తక్కువవేనని ప్రధాని నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కొనియాడారు. పెట్టుబడి సహాయం పెంచడం పట్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని రైతులు పక్షాన ప్రచారానికి ప్రధానికి కృష్ణ మండలం భారతీయ జనతా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు పేదల సొంతింటి కల నేరుచేందుకు గాను రెండు కోట్ల ఎన్నో నిర్మా ణాలు చేపట్టనున్నట్టు ప్రకటించారని ఏ నిర్ణయంతో అర్హులైన పేదలకు ఇల్లు మంజరై వారికి సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు ప్రధాని మోడీ నిరంతరం రైతుల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్మ చేయకుండా ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కృష్ణ జాతీయ కౌన్సిలర్ సభ్యులు అమర్ దీక్షిత్, మండల అధ్యక్షుడు జి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నల్లె నరసప్ప, మజ్జిగ సురేష్, జి హుస్సేనప్ప, మాజీ ఎంపిటిసి కొంకల వెంకటేష్, దండు రాఘవేంద్ర, పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం




**మాగనూర్, జనవరి 2, (జనంసాక్షి):** మక్తల్ మార్కెట్ కమిటీ పాలక వర్గం ఈ నెల 3న శుక్రవారం రోజు ఉదయం 9:00 గంటలకు మక్తల్ నెహ్రూ గంజ్ వ్యవసాయ మార్కెట్ ఆఫీస్ ఆవరణలో ప్రమాణ స్వీ కారం చేయనున్నారనీ మండల కాంగ్రెస్ అద్యక్షుడు ఆనంద్ గౌడ్ తెలిపారు. మాగనూరు మండలానికి చెందిన ఇద్దరు డైరెక్టర్లు శంకర్ లింగం. (కోల్పూర్), బాలప్ప (నేరడగం) ఉన్నారనీ తెలిపారు. వారి ని నియమించిందుకు ఎమ్మెల్యే శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి మంత్రి జూపల్లి, శాఖల మంత్రులు, మక్తల్ ఎమ్మెల్యే "డాక్టర్" వాకిటి. శ్రీహరి పాల్గొంటున్నారనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు మహిళా మణులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**మఖ్తల్, జనవరి 02, (జనంసాక్షి):** మక్తల్ లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ శుక్రవారం లైన్ సేవా భవన్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షులు లైన్ డివి చారి తెలిపారు. డిస్టిక్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం రామ్ రెడ్డి లైన్స్ కంటి దవాఖాన సహకారంతో కంటి సమస్యలు ఉన్నవారు రావాలని తెలిపారు. ఉచిత కంటి పరీక్షకు వచ్చేవారి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉండాలని అన్నారు. వచ్చేముందు రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు మూడింటి జిరాక్స్ ప్రతి తమ వెంబడి తీసుకురావలసిందిగా కోరారు. సకాలంలో విచ్చేసి జయప్రదం చేయగలరని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లైన్ డివీ చారి తెలిపారు.

## నేడే కంబాలాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**శ్రీరంగాపూర్, జనవరి 2, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామంలో 03-01-2025 శుక్రవారం ఉదయం శుక్రవారం 08:30 నిమిషాలకు యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ దగ్గర వనపర్తి మిత్ర కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలో ఉన్న కంటి సమస్యలు దగ్గర చూపు, దూరం చూపు, మెడ నొప్పికి, కంటిలో నీరు కారటం, కళ్ళు మసగగా కనిపించడం, విద్యార్థులకు కంటి సమస్యలు, చిన్నపిల్లల్లో కంటి సమస్యలు, షుగర్ ఉన్నవారికి కంటి నరం పరీక్ష ఉచితంగా చేయబడును, కంటి అద్దములను అతి తక్కువ ధరకు ఇవ్వబడును, కంటి ఆపరేషన్లను మన హాస్పిటల్ నందు కంప్యూటర్ మిషన్ ద్వారా చేయబడును చేసిన గంటకి డిశ్చార్జ్ చేయబడును' ఇట్టి అవకాశంని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరు.

## పేట డీపీఆర్ఓ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ (డిపిఆర్ఓ) కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. 2025 కొత్త సంవత్సర కేక్‌ను డిపిఆర్ఓ ఎం.ఏ. రషీద్ కట్ చేసి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో జీవించాలని డిపిఆర్ఓ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి శ్రీవారి ప్రసాదాన్ని అందజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో, జనవరి 02, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ముఖ్యమంత్రి చాంబర్లో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రి కి అందజేశారు. వనపర్తి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా సహకారం అందించాలని కోరారు.

**చెరువుల బలోపేతానికి నిధుల మంజూరు**

మూడు చెరువులకు 2 కోట్ల 43 లక్షలు మంజూరు చేస్తూ జీవోలను జారీచేసిన ప్రభుత్వం. వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు చెరువుల పటిష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల 43 లక్షల నిధులు మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు. పెద్దమందడి మండల కేంద్రంలోని పెద్ద చెరువు బలోపేతం కోసం ఒక కోటి 12 లక్షలను,దొడగుంటపల్లి గ్రామ ఊర చెరువు పటిష్టత కోసం 76 లక్షలు, వెల్టూర్ చెరువు పటిష్టత కోసం 66 లక్షల50వేల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ చెరువులను పటిష్ట పరచడంతో ఆయా గ్రామాలకు సంబంధించిన దాదాపు 1500 నుంచి 2000 ఎకరాలకు నిరాటంకంగా సాగునీరు అందించవచ్చునని తెలిపారు. అన్నదాతల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో న్యూ ఇయర్ వేడుకలు



**గద్వాల నడిగడ్డ, జనవరి 2, (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు నూతన సంవత్సరం వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కొత్త ఉత్సాహంతో అన్ని శాఖల అధికారులు పని చేయాలన్నారు. గత ఏడాది తనకు జిల్లాలో పూర్తి చేసిన తొలి సంవత్సరంగా చాలా విలువైన అనుభవాలను అందించిందని తెలిపారు. గత ఏడాది ప్రారంభ స్థాయి నుండి నేర్చుకోవడం జరిగిందని, ఇప్పుడు మరో సంవత్సరం కోసం ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో పనిచేస్తామన్నారు. 2024లో వెనుకబడ్డ అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ఏడాదికి సమగ్ర ప్రణాళికలతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఒక ఫైల్ కేవలం పత్రం కాదని,అది ఒక జీవితమని ప్రతి ఫైల్ వెనుక ఉన్న భావాలు,అవసరాలు గుర్తించి, నిబంధనలతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా, ప్రతి అధికారి తన పాత్రను జవాబుదారీతనంతో విధులను నిర్వర్తించాలని అన్నారు. సృజనాత్మక ఆలోచనలతో, టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించి, వేగంగా, నాణ్యతతో ప్రజలకు సేవలు అందించాల న్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు దైవ కార్యమని, అధికారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదలతో పని చేయాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అధికారు లలో కలసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు,ఎ.ఓ. వీర భద్రప్ప, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొడక్షన్ నెంబర్-1 చలనచిత్రం ప్రారంభించిన పట్నం మాణిక్యం




**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 02 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని చిత్రపురి రా హౌస్ శివాలయంలో ఎస్ఆర్ మూవీ జంక్షన్ సమర్పణలో చింతల సతీష్ రాజ్ దర్శకత్వంలో నిర్వహిస్తున్న ప్రొడక్షన్ నెంబర్-1 చలనచిత్రాన్ని డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం క్లాప్ కొట్టి ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రొడక్షన్ నెంబర్ వన్ చలనచిత్రం ప్రముఖ నటీనటులతో మంచి కథ చిత్రంగా పొందుతున్నదని తెలిపారు. కుటుంబ సమేతంగా చూసే విధంగా చిత్రం షూటింగ్ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోని ప్రముఖ నటులు, కమెడియన్ ఖాతాంబరి కిరణ్, హీరో యామన్, హీరోయిన్ హర్షిత, సినిమా టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## మృతుడు గట్టు రవీందర్ కుటుంబానికి అండగా ఉంటాం

- బిజెపి మెదక్ పార్లమెంట్ ఎంపీ రఘునందన్ రావు



**నంగునూరు, జనవరి 2, (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అప్పలయి చెరువు గ్రామానికి చెందిన బిజెపి ఓబీసీ మోర్చా నంగునూరు మండల అధ్యక్షుడు గట్టు రవీందర్ డిసెంబర్ 31 తారీకు రోజు గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని గురువారం రోజు మృతుడు గట్టు రవీందర్ కుటుంబాన్ని బిజెపి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి గట్టు రవీందర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నంగునూరు మండలం బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయం వైపే నాఈ పోరాటం

- అన్నా అంటే నేనున్నానంటూ తను ఎంచుకున్న మార్గంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా విశ్వకర్మలకు మంచి రోజులు తెచ్చే తీరుతా
- కొండోజు నరసింహ చారి

**కౌడిపల్లి, జనవరి 2, (జనంసాక్షి):** విశ్వకర్మ స్వర్ణకారుల వెండి బంగారం వ్యాపారస్తుల సమస్యల పైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబునీ కలిసిన అంతారం గ్రామనికి చెందిన ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ యండి కొండోజు నర్సింహ చారి వెండి బంగారం వ్యాపారస్తులు స్వర్ణకారులు కార్పెంటర్ వృత్తి దారులు ఒక నకిలీ పోలీస్ వెండి బంగారం వ్యాపారస్తులకు స్వర్ణకారులకు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న విషయం కొన్ని చోట్ల స్వర్ణకారులను. వెండి బంగారం వ్యాపారస్తులను కొందరు పోలీసులు వేధిస్తున్న విషయం కొన్ని చోట్ల ఫారేస్టు అధికారులు కార్పెంటర్ వృత్తి దారులను వేధిస్తున్న విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. చట్టాలల్లో మార్పులు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకి వివరించడం జరిగింది. అన్ని విషయాలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే డిజిపికి ఫోన్ చేసి ఫెక్ పోలీసును వెంటనే పట్టుకోవాలి స్వర్ణకారులపైన వెండి బంగారం వ్యాపారస్తుల పైన అక్రమ కేసులు పెట్టకూడదు కేసుల పేరిట వేధించ కూడదు అని చెప్పడం జరిగింది త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కలుద్దాము అని విశ్వకర్మలకు భరోసా ఇవ్వడంతో ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చినటువంటి 33 జిల్లాల విశ్వకర్మలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 02, (జనంసాక్షి):** వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు ఆహ్వానించారు. సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి ప్రమాణ స్వీకార మహొూత్సవానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈనెల 5న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి జేఆర్ఆర్ ఫంక్షన్ హాల (మంజీరా ఆస్పత్రి) సమీపంలో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో సమాజ పెద్దలు నాయికోటి రామప్ప, కార్యనిర్వాహక అధ్యక్షులు చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి



కొంక రాజేశ్వర్, కోశాధికారి సంతోష్ పాటిల్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, రవి పాల్గొన్నారు.

### టిజిఐఐసి చైర్మన్‌కు ఆహ్వానం

ఈనెల 5న ఏర్పాటుచేసిన వీరశైవ లింగాయత్ సమాజం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని నూతన జిల్లా



అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ఆహ్వానించారు. వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ నూతన ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి సంతోష్ పాటిల్, జిల్లా సీనియర్ నాయకులు వెన్న చక్రేశ్వర్, అనిల్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాలతోనే దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం

- హవేలీ ఘనపూర్ ఎంఈఓ నాచారం మధుమోహన్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 2, (జనంసాక్షి):** పిఆర్‌టియు టీఎస్ హవేలి ఘనపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు స్థానిక మండల మండల వనరుల కేంద్రంలో స్థానిక మండల విద్యాధికారి నాచారం మధు మోహన్ చే నూతన సంవత్సర 2025 క్యాలెండర్, గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల సాధనలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు తన వంతు పాత్రను పోషించాలని బడుగు బలహీన వర్గాల విద్యార్థులు దాదాపుగా 80 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారిని ఉన్నత శిఖరాల్లోకి తీసు కుపోయే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో మౌలిక వసతుల గురించి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ప్రతి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఒక కుటుంబంగా భావించి వారికి ప్రాక్టికల్గా విద్యా బోధన చేసి మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యునిదేనని పీఆర్‌టియు సభ్యులను, మండల కమిటీ ఉద్దేశించి ప్రసంగించారు. మండల శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియు ధ్యేయమని ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరియు



విశ్రాంత ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని దాదాపుగా 25 సంవత్సరాల నుండి సమస్యకు పరిష్కారం కాక ఉన్నటువంటి ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ ను సాధించి త్వరలోనే అన్ని విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే విధంగా పిఆర్టియు రాష్ట్ర శాఖ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ హవేలీఘన్పూర్ మండలశాఖ అధ్యక్షులు రెడ్డి గారి సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల జిల్లా బాధ్యులు శ్రీనివాస్, సంగమేశ్వర్, శ్రీహరి, త్యార్ల శ్రీనివాస్, మహిళా బాధ్యులు స్రవంతి, యూనిస్,గంగమని, సంతోషి కుమారి, సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ శ్రీహరి,సంతోష్ కుమార్, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, జనవరి 02, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో రహదారుల విస్తరణ పెండింగ్ పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పానగల్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, సహామిగతా పెండింగ్ రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బిడిఈ సీతారామస్వామి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా పరువురికి గాయాలు

**శివ్వంపేట, జనవరి 2, (జనంసాక్షి):** ఆటో బోల్తా పడి కూలీలు తీవ్రంగా గాయపడిన ఘటన మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల శివారులో గురువారం మధ్యాహ్నం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం లక్ష్మాపూర్ శివారులో గత కొన్నిరోజులుగా పలు మండలాలకు చెందిన పేద కుటుంబాలకు చెందినవారంతా కస్టోడియన్ భూములు పొదలు తొలగిస్తుండగా విషయం తెలుసుకున్న చిన్నగొట్టిముక్ల చెందిన పలువురు పేద కుటుంబాల మహిళ రైతులు కస్టోడియన్ భూములు చదును కోసం లక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లగా అక్కడ గుమ్మడిదల పోలీసులు పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించగా ఇది గమనించిన మహిళా కూలీలు టాటా ఎస్ ట్రాలీ ఆటోలో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలో పాల్గొనడానికి వెళ్తుండగా చిన్నగొట్టిముక్ల శివారులో టిక్యా దేవమ్మ గూడ గ్రామ పంచాయతీ సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో చెట్టుకు ఢీకొన్నది. ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలందరు ఆటోలో నుండి కిందపడిపోయి తీవ్రంగా గాయపడగా సమాచారం అందుకున్న శివ్వంపేట పోలీసులు అక్కడికీ చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం శివ్వంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.



## జనం సాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు



**అచ్చంపేట, జనవరి 2, (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువేయడంలో వాటి పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జనంసాక్షి దినపత్రిక 2025 వార్షిక క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. లక్షలాది మంది పాఠకుల నుంచి విశేష ఆదరణ పొందడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా పత్రికలు ముందు వరుసలో ఉంటూ పాఠకుల మదిలో సుస్థిర స్థానం పొందిందన్నారు. కార్యక్రమంలో జనంసాక్షి అచ్చంపేట రిపోర్టర్ పందిరి శ్రీధర్ కమిషనర్ శ్యాంసుందర్ సోమ్లా, రమేశ్, టౌన్ ప్లానింగ్ అధికారిణి మనోజ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నర్సమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ నాయకులు



**మల్దకల్, జనవరి 2, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన న్యూస్ రిపోర్టర్ ఎస్.తిరుమలేష్ నాన్నమ్మ ఎస్.నర్సమ్మ వయసు(98) సంవత్సరాలు వృద్ధాప కారణంగా బుధవారం రాత్రి భౌతికంగా దూరమైన నేపథ్యంలో ఈ విషయం తెలుసుకున్న మల్దకల్ మండల మాజీ జడ్పీటిసి వై.ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వై.సత్యారెడ్డి, ఎస్.నర్సమ్మ భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.నర్సమ్మ అంత్యక్రియల నిమిత్తమై మాజీ జడ్పీటీసీ వై.ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం నర్సమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఓదార్చారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి





**శివ్వంపేట, జనవరి 2, (జనంసాక్షి):** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామ సమీపంలో గురువారం టాటా ఏస్ ఆటో అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో చిన్న గొట్టిముక్ల గ్రామస్తులు గాయపడిన విషయం తెలుసుకొని మండల కేంద్రమైన శివంపేటలోని ప్రవేట్ నర్సింగ్ హొూమ్‌లో చికిత్స పొందుతున్న బాధితులను కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పరామర్శించి అధైర్యపడవద్దని అండగా మేముంటానని భరోసా కల్పించారు. మెరుగైన చికిత్స అందించాలని అక్కడి వైద్యులను రాజిరెడ్డి సూచించారు. రాజిరెడ్డి వెంట బాధితులను పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గు ప్తా పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఉమా లక్ష్మీకాంతా రావు, కమలాపూల్ సింగ్, మండల నాయకులు వారాల గణేష్, షేక్ అలీ, ఈసారపు రాజు గౌడ్ ఉన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ



**మల్దకల్, జనవరి 2, (జనంసాక్షి):** మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పిఆర్ టియు మల్దకల్ మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్ టియు క్యాలెండర్ ను మండల విద్యాధికారి సురేష్,జిల్లా పిఆర్టియు గౌరవ అధ్యక్షులు ఎల్ నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎల్ నరసింహ రెడ్డి,మండల అధ్యక్షుడు వెంకట్ రాములు, కార్యదర్శి గోవిందు, మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, మన్నెమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## పద్మశాలిల సమస్యల పరిష్కారానికి కృషి

**రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్**



**శివ్వంపేట, జనవరి 2, (జనంసాక్షి):** పద్మశాలిల సమస్యల పరిష్కారానికీ చిత్తశుద్ధి తో కృషి చేస్తామని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దంతాన్ పల్లి గ్రామంలో పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించారు. జరిగిన సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలిల హక్కుల సాధ నకు ఆహర్నిశలు పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల వెంకటేశం, గౌరవ అధ్యక్షులు వేముల బాల్ రాజ్, జిల్లా అధ్యక్షులు మేకల జయ రాములు, పాల్గొన్నారు.

## డిసిసిబి క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన డీఈవో



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 02, (జనంసాక్షి):** ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. పటాన్చెరువులో డిసిసిబి డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో డీఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసిసిబి క్యాలెండర్, డైరీలను ముద్రించడం జరుగుతుందన్నారు. గురువారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది అని తెలిపారు.

## వివాహిత మహిళ అదృశ్యం



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 2, (జనంసాక్షి):** ఓ వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం చిన్న ఘనపూర్‌లో గురువారం చోటు చేసుకుంది.. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం. చాకలి జ్యోతి (26) తన భర్త చాకలి శ్రీనివాస్ నిత్యం మద్యం సేవించి వేధించేవాడని, ఈ క్రమంలో వేధింపులు ఎక్కువ కావడంతో బుధవారం రాత్రి ఇంట్లో నుండి వెళ్లిపోయింది. వాళ్ల తల్లి గారైన చిలపుచేఢ గ్రామానికి చెందిన చాకలి భాగయ్య (అదృశ్యమైన మహిళ తండ్రి) కొల్చారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆమెకు 10 సంవత్సరాల క్రితం వివాహం కాగా నలుగురు సంతానం కలిగినప్పటికీ ఇద్దరు మృతి చెందగా, ఇద్దరు కొడుకులు ఉన్నారు. కొల్చారం ఎస్సై మమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపుకోసం బూత్ స్థాయిలో పార్టీనీ బలోపేతం చేయాలి

- **బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్యాల ప్రదీప్ కుమార్**




**మహబూబ్ నగర్ బ్యూరో, (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీ బలోపేతానికి బూత్ వస్తాయి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అన్న యోజన కింద అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుందనీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు లేని నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టి ఇవ్వడం లేదనీ ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని, అది జీర్ణించుకోలేక కాంగ్రెస్ బిజెపి పై తప్పుడు ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిలి గారి రమేష్ కుమార్, ఉపాధ్య క్షులు రాజేష్, సీనియర్ నాయకులు పడకుల బాలరాజు, పాండురంగా రెడ్డి, కే సతీష్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, సాహితి రెడ్డి మైనార్టీ ఫరూక్, పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న కొమ్మూరి



**చేర్యాల, జనవరి 02, (జనంసాక్షి):** తమ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రెడ్డి గురువారం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ, కొమురవెల్లి దేవాలయ ధర్మకర్తలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## పొలం వద్ద నీరు పెట్టేందుకు వెళ్లి..



**పాపన్నపేట, జనవరి 02, (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడిచన్ పల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బుట్ట జీవయ్య (63) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం గ్రామ శివారు లోని మంజీరా నది ఒడ్డున ఉన్న పొలం వద్ద నీరు పెట్టేందుకు వెళ్లాడు. నీళ్లు పెట్టేందుకు మోటారు ఆన్ చేయగా పనిచేయక పోవడంతో నదిలోకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడక మృతి చెందాడు. సమీప పొలాల వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారుంచారు.

# చేర్యాలలో ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు

- **మార్కెట్ చైర్మన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ**



**చేర్యాల, జనవరి 02 (జనంసాక్షి):** చేర్యాల మండల కేంద్రంలో జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చేర్యాల పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల కమిటీల ఆధ్వ ర్యంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేర్యా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న సహకారంతో ప్రజా నేత కొమ్మూరి జన్మదినం సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా-వెంకన్న మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తున్న అపార భగీరథుడికి దేవుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో దీవించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి, మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, మంచాల చిరంజీవులు, బందీగ రాకేష్ కృష్ణ, అందే నాని, చెటుకూరి కమలాకర్, కర్క సంతోష్ రెడ్డి, భూమని బాలరాజు, మహేందర్ రెడ్డి, వంగ జయ రెడ్డి, తోళ్ల రాజేశ్వరి, సందిటి లక్ష్మీ, పార్వతి, చలలత, ఆడెపు నరేందర్, ఆడెపు చంద్రయ్య, ఎండి జహూరద్దీన్, చెవిటి లింగం, ముస్త్యాల యాదగిరి తడక లింగం, పాల లక్ష్మీ నారాయణ, బండారి కనకయ్య, కొండపాక భిక్షపతి, అల్లం శ్రీనివాస్, కాటం శ్రీనివాస్, అంబటి అంజయ్య, గూడెపు మహేష్, తాళ్లపల్లి రమేష్, బోయిని శ్రీనివాస్, వేణు మోహన్, పార్టీ నాయకులు, అభిమా నులు భారీ సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# అవినీతిరహిత స్వచ్ఛమైన పాలన దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది



**మహబూబ్ నగర్ బ్యూరో, (జనంసాక్షి):** ప్రజా ప్రతినిదులు, అధికారులు ఒక టీమ్‌గా పని చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయ వచ్చని మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహబూబ్ నగర్ నియోజక వర్గంలో డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మైన్స్ తదితర శాఖల అధికారులతో సమస్య నిర్వహించి, నియోజకవర్గంలో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందని అన్నారు. అవినీతి రహిత స్వచ్ఛమైన పరిపాలన దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పురోగతి, పూర్తి అయినవి, అలాట్‌మెంట్ జరిగినవి, ఇంకా అలాట్మెంట్ చేయ వలసిన ఇండ్లు, పూర్తి అయిన ఇండ్లను మౌలిక వసతులు కల్పన గురించి ఈ సమీక్షలో చర్చించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో 3550 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయగా 2929 ఇండ్లు పూర్తి చేసినట్లు, 410 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నట్లు, 211ఇండ్లు ఇంకా మొదలు పెట్ట లేదని, 2667 ఇండ్లు ఆలాట్‌మెంట్ చేయడం జరిగిందని గృహ నిర్మాణ శాఖ పి.డి. తెలిపారు. మహబూబ్ నగర్ నియోజక వర్గంలో మదనపల్లి తండా, అల్లీ పూర్, చౌదరి పల్లి, ఓబులాయపల్లి, కోడూర్, ఫతేపూర్, యారాన్ పల్లి, మౌలాలి గుట్ట, యెను గొండ లో పూర్తి అయి కేటాయింపు కానివి లబ్దిదారులకు కేటాయించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కొత్తగా నిర్మాణం పూర్తి చేసిన ఇండ్లకు 9 కోట్ల 7 లక్షల రూపాయలు మౌలిక వసతుల కల్పనకు మంజూరు అయ్యాయని,11 కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు ఆయన సూచించారు. నీటి సరఫరా కనెక్షన్‌లు లేని డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలలో మిషన్ భగీరథ అధికారులు పరిశీలన చేసి వాటర్ కనెక్షన్ లు ఇవాళ అన్నారు. రాబోయే వేసవిలో గ్రామాలు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ కి ఎమ్మెల్యే సూచించారు.సాగు నీటి పారుదల శాఖకు సంబంధించి చెక్ డ్యాంలు నిర్మాణం, మంజూరు అయిన వాటి ప్రగతి, చేపట్ట వలసిన పనుల పై చర్చించారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం హన్వాడ మండలం ఇబ్రాహింబాద్ గ్రామంలో 2 కోట్ల 77 లక్షల 50 వేల అంచనాతో పెద్ద వాగు పై నిర్మించే చెక్ డ్యాం, 2 కోట్ల 68 లక్షల అంచనాతో ముని మోక్షం గ్రామంలో పెద్ద వాగు పై నిర్మించే చెక్ డ్యాం, 2 కోట్ల 68 లక్షల 10 వేలతో గొండ్యాల గ్రామంలో పెద్ద వాగు పై నిర్మించే చెక్ డ్యాం, 3 కోట్ల 35 లక్షల అంచనా వ్యయంతో వేపూర్ గ్రామం చిన్న వాగు పై నిర్మించే చెక్ డ్యాంల పనుల పై చర్చించారు. చెక్ డ్యాం పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. హన్వాడ మండలం ఇబ్రాహీం బాద్, తిర్మల్ గిరి, కోధూర్, ఓబులాయపల్లి లో పెద్ద వాగుపై నిర్మించే చెక్ డ్యాం పనులు అంచనాలు మంజూరు పై చర్చించారు. పంచాయతీ రాజ్ శాఖచే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా2023-24 సంవత్సరంలో చేపట్టిన సి.సి.రోడ్ల నిర్మాణం ప్రగతి, 2024-25 సంవత్సరం లో చేపట్టే పనులు పై చర్చించారు. అంగన్ వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు, టాయి లెట్ లు, సి.అర్.అర్, ఎస్.డి.ఎఫ్ పనుల గురించి చర్చించి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్, నీటి పారుదల శాఖ ఎస్.ఈ చక్రధరం, పంచాయతీ రాజ్ ఈ ఈ నరేందర్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ వెంకట రెడ్డి, ఇంట్రా ఈ ఈ పుల్లా రెడ్డి, అర్.డి.ఓ నవీన్ పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

- రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధి రంగంలో అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలి
- తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల రామకృష్ణ గౌడ్



**మహబూబ్ నగర్ బ్యూరో, (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలండర్‌ను గురువారం కలెక్టర్ విజయేంద్ర బోయి, స్థానిక సంస్థల అదనపు జాయింట్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావుల చేతుల మీదుగా ఆర్, బి అతిథి గృహంలో కేక్ కట్ చేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎస్. విజయకుమార్, కార్యదర్శి వరప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు రవీందర్, యాదగిరి, కోశాధికారి టైటస్ పాల్, ఉపాధ్యక్షులు శ్రీను గౌడ్, రాంపాల్, సంధ్య, డాక్టర్ శివరాజ్, బాలు యాదవ్, తానాజీ, జాయింట్ సెక్రటరి మురళీధర్, డాక్టర్ నరేష్ స్వాతి, జాకీర్ అహమ్మద్, ఆర్గనైజింగ్ సెక్రెటరి గంగాధర్, ప్రచార కార్యదర్శి జగదీష్ కుమార్, కార్యాలయ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి వీరా రెడ్డి, క్రీడా కార్యదర్శి కరణం రాజు, కార్యవర్గ సభ్యులు సి.యచ్ శ్రీనివాసులు, నాగరాజు, ఇమ్రాన్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు

**మల్దకల్, డిసెంబర్ 2, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారము తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్,జిల్లా బి ఆర్ఎస్ నాయకుడు బాస్ హనుమంతు నాయుడు స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ వారికి శేష వస్త్రం తోపాటు చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. వీరి వెంట సింగల్ విండో మాజీ చైర్మన్ సంకాపురం రాముడు, నాయకులు వడ్డేపల్లి లక్ష్మారెడ్డి, జోగులాంబ మాజీ చైర్మన్ రవి ప్రకాష్ గౌడ్,కిషోర్, శేఖర్ నాయుడు,నాయకులు జై నడిగడ్డ యూత్ చీఫ్ కోఆర్డినేటర్ బొమ్మల రామకృష్ణ,ఎస్ రాము,వీరేష్ సత్యం,రామకృష్ణ,మోహన్ గౌడ్,మధు,శివన్న,రాముడు, రాముడు,వెంకటేష్,గంజిపేట రాజు తదితరులు పాల్గొన్నారు.





(జనంసాక్షి): హైదరాబాద్‌లో నూతన సంవత్సరం(2025) సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర గొప్పది

- ఎస్సై నాగరాజు, ఎంపీడీవో ఆంజనేయులు
- 2025 జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



**లింగాల, జనవరి 2, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర గొప్పదని ఎస్సై నాగరాజు, ఎంపీడీవో ఏ ఆంజనేయులులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రక్షక బటనిలయంలో, ఎంపీడీవో కార్యాలయం లో ఎస్సై నాగరాజు, ఎంపీడీవో ఆంజనేయులు,ఎంపీ ఓ చంద్రశేఖర్ లు జనం సాక్షి తెలుగు దినపత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారంలో వాస్తవాలను వెలికి తీయాలని అన్నారు. మండల నాయకులు ముస్తఫా,శివాజీ,రాము, కృష్ణ, రాజు, లక్ష్మణ్, ఇంద్ర కుమార్, పాత్రికేయ సోదరులు ఆంధ్రప్రభ పాత్రికేయులు చంద్రశేఖర్, ప్రజా సాక్షి మైలగాని, శ్రీనివాసులు, జనం సాక్షి గుడి శ్రీనివాసులు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్తా దిన పత్రికలు ప్రజలకు అధికారులకు వారధిగా ఉండాలి : తహసిల్దార్ వరలక్ష్మి



**వీపనగండ్ల, జనవరి 2, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం శనార్థి దినపత్రిక క్యాలెండర్ ను వీపనగండ్ల మండల తహసిల్దార్ వరలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ... వార్త దినపత్రికలు ప్రజలకు ప్రజాప్రతి నిధులకు రాజకీయ నాయకులకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీయడంలో వార్త దినపత్రికలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, ఆర్ ఐ కురుమూర్తి, అక్షర విజేత విలేఖరి శశిధర్ గౌడ్, శనార్తి దినపత్రిక విలేఖరి జెట్టి సూర్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తులో అందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో, (జనంసాక్షి):** భవిష్యత్తులో అందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మీరంతా చదువులో బాగా రాణించాలని, కష్టపడి మంచిగా చదువుకొని, పదవతరగతి చదివే విద్యార్థులు మంచి మార్కులు సాధించి మంచి కళాశాలలో సీటు సాధించాలని, సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, బెడ్, షీట్స్, స్కూల్ బ్యాగ్, టిఫిన్ బాక్స్ లను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ శ్యామ్యూల్, జగపతి రావు, రమణయ్య, తిరుపతి రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శామ్యూల్ దాసరి, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

# భక్తజనసంద్రంగా శ్రీ సిద్ధి వినాయకుని క్షేత్రం

## దర్శించుకున్న దత్త గిరి మహారాజ్, మాజీ ఎంపీ బీబీ పాటిల్

**న్యాల్‌కల్, జనవరి 02, (జనం సాక్షి) :** పార్వతీదేవి తనయుడి క్షేత్రం భక్తజనంతో జనసంద్రంగా మారింది. స్వయంభూగా కొలువు దీరిన శ్రీ సిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. చందన వదనుడి జయంతోత్సవాల్లో భాగంగా కంచి కామకోటి పీఠం, ఆలయ ట్రస్ట్ మండలి, ప్రముఖ జ్యోతిష్య పండితులు గిరీష్ జోషి వారి ఆధ్వర్యంలో గురువారం మూడవరోజు యజ్ఞ, యాగాలతో శోభిల్లింది. 225 వ సిద్ధి వినాయకుని జయంత్యోత్సవాల్లో భాగంగా బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత శిఖామణి శ్రీ దత్తగిరి మహారాజ్, భాజపా నేత, మాజీ ఎంపీ బీబీ పాటిల్ గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**వందలాది దంపతులతో శత చండి మహాయాగం**







జయంతోత్సవాల్లో భాగంగా మూడవరోజు యాగ మండపంలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, పరికర ప్రాంతాలకు చెందిన దాదాపు 400కు పైగా దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని మహా చండీయాగాన్ని చేపట్టారు. ప్రముఖ జ్యోతిష్య పండితులు గిరీష్ జోషి ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో వేద పండితులు మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు యాగం కొనసాగింది. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం శత చండీయాగంలో ఉన్న దంపతులు శ్రీ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్నారు. భక్తుల కోసం ప్రత్యేకంగా ఉచిత, లఘు, ప్రత్యేక, శీఘ్ర దర్శనాలను ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులకు మహాప్రసదాన్ని అందజేశారు. సిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు వందలాదిగా తరలిరావడంతో సిద్ధి వినాయకుని క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. బీదర్, హుమ్నాబాద్, నారాయణఖేడ్ లకు చెందిన పలువురు భక్తులు ప్రత్యేకంగా తరలివచ్చి ఆలయ మండపంలో భజనలు చేస్తూ ప్రదక్షిణలు చేశారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై చెల్లా రాజశేఖర్ వివేక్షణలో భద్రతను ఏర్పాటు చేశారు.

# కమ్యూనిస్ట్ సైద్ధాంతిక తత్వవేత్త ఏబి బర్ధన్

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్




**కాప్రా (జనంసాక్షి) :** కమ్యూనిస్ట్ సైద్ధాంతిక తత్వవేత్త ఏబి.బర్ధన్ అని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ అన్నారు. ఏబి.బర్ధన్ 9వ వర్ధంతిని ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విఎస్ బోస్ మాట్లాడుతూ కామ్రేడ్ ఏబీ. బర్ధన్ తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను అనుసరించి ప్రజలతో, కార్యకర్తలతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. బర్ధన్ విద్యార్థి దశ నుంచి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని, 80,90 దశకంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం బర్ధన్ పోరాటయోధులకు ఉపరాష్ట్రపతి పదవిని తీసుకోకుండా సున్నితంగా తిరస్కరించారని తెలిపారు. నా జీవితం ప్రజలు, పార్టీ కార్యకర్తలతోనే అని చెప్పడం బర్ధన్ నిస్వార్థతకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# బీసీ మహాసభలు విజయవంతం చేయాలి : కుమారస్వామి



**కాప్రా, జనవరి 3 (జనంసాక్షి ) :** ఈ నెల 3న బీసీల మహాసభను విజయవంతం చేయాలని బీసీ నాయకుడు, టిఆర్ఎస్ పార్టీ ఏఎస్ రావు నగర్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి అన్నారు. బీసీ నాయకులతో కలిసి మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు పరచాలని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర కులగల సర్వే ప్రకారం రాష్ట్రంలో 60 శాతం బీసీలు ఉన్నారు. బీసీలకు అన్యాయం జరుగుతే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇంద్ర పార్క్‌లో నిర్వహించే బిసి మహాసభకు ఎమ్మెల్సీ కవిత ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. మహాసభను విజయవంతం చేయాలని ఆయన. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు శివకుమార్, విజయకుమార్, బాలకృష్ణ వంశరాజ్ మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, జనవరి 2 (జనంసాక్షి) :** అలంపూర్ నియోజకవర్గం. మనవపాడు మండల పరిధిలోని.. చిన్న పోతులపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గురువారం సందర్శించారు. పిల్లల మెనూ గురించి , పిల్లల చదువుల గురించి మౌలిక వసతులపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణారెడ్డి ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణారెడ్డి,ఎమ్మెల్యే విజయుడు దృష్టికి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు బాత్రూములు సరిగా లేవని ఇట్టి విషయమును గమనించి పాఠశాలకు బాత్రూములు గదులు నూతనంగా నిర్మించి సహకరించాలని వారు పేర్కొన్నారు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు మాజీ సర్పంచు రాజశేఖర్ రావు, యుగంధర్,చిన్న బీచుపల్లి,ఈశ్వరయ్య,మైబు, పుల్లూరు రఘురెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




# సర్కారు నిర్ణయంపై టియుటీఎఫ్ హర్షం





**హైదరాబాద్ (జనంసాక్షి) :** చదువు మాత్రమే బడుగు బలహీనవర్గాల వారి జీవితాన్ని మారుస్తుందని నమ్మి వారికి చదువును దగ్గర చేయాలనే ఉద్దేశంతో మహిళా పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేసిన మొదటి ఉపాధ్యాయిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ, జీ వో నంబర్ 9ని ఈరోజున విడుదల చేయడాన్ని ఆహ్వానిస్తూ ప్రతి సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమళ్ళ వెంకన్న హర్షం ప్రకటించారు. టియుటిఎఫ్ పక్షాన అన్ని పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# మాజీ సీఎంను కలిసిన ఎమ్మెల్సీ



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 2 ( జనం సాక్షి):** సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం, బి ఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు్ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రావ్,మహిపాల్ రెడ్డి,యమిరెడ్డి,శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

# మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఏపీ మంత్రి నిమ్మల పరామర్శ



**కాప్రా, జనవరి 3 (జనంసాక్షి) :** ఇటీవల గుండెపోటుతో మరణించిన మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా మన్నే చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. మన్నె సుబ్రహ్మణ్యం కొడుకు మన్నె నాగ ఫణింద్రకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు టిజికె మూర్తి నాయకులు నీరుగొండ సతీష్ బాబు,రాముల యాదవ్, సాంబశివరావు, ఎస్ పి బోస్, ఉప్పలపాటి రఘు,మధు,పాపారావు, కొత్తపల్లి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# బొంరాస్‌పేట తహాశీల్దార్‌కు శుభాకాంక్షలు



**బొంరాస్‌పేట, జనవరి 2(జనంసాక్షి):** మండల తహసిల్దార్ పద్మావతిని గురువారం కార్యాలయంలో ఆర్ఐ శిరీష ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ రవీందర్ నాయక్, కార్యాలయ సిబ్బంది మమత, వెంకట్ రాములు, సత్యం పాల్గొన్నారు.